క్లుప్తంగా

ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ఎన్పీకుంట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్టీయూ మండల కమిటీ ఎన్నుకునేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా వీరమహేశ్వర, ఆర్థిక కార్యదర్శిగా ధనుంజయరెడ్డి, ఉపాధ్యక్షులుగా చరణ్, తిరుమల ప్రసాద్, కార్యదర్శులుగా రమేష్‌కుమార్, ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్లుగా హరిప్రసాద్‌రెడ్డి, జవహర్, రామాంజులు, వెంకటేశ్వర్లు, రమణానాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ



ప్రయాణికురాలికి సెల్‌ఫోన్ అందిస్తున్న ఆర్టీసీ అధికారులు

ధర్మవరం అర్బన్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ప్రయాణికురాలికి అందజేసి ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ చాటుకున్నారు. ధర్మవరం ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. గుత్తి మండలం రాయలచెరువుకు చెందిన భాగ్యలక్ష్మి ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కర్నూలు నుంచి వస్తుండగా గుత్తిలో ఎక్కింది. అనంతపురంలో ఆమె బస్సులో రూ.7 వేలు విలువ చేసే సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. కండక్టర్ నూర్‌మహమ్మద్ సెల్‌ఫోన్‌ను ధర్మవరం ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. సెల్‌ఫోన్ ద్వారా ప్రయాణికురాలి అడ్రస్ తెలుసుకున్న అధికారులు శుక్రవారం డిపో వద్దకు పిలిపించారు. అనంతరం ఆమెకు సెల్‌ఫోన్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, ఉద్యోగులు సుమో శీన పాల్గొన్నారు.

రస్తా పరిశీలన

కదిరి అర్బన్: మండల పరిధిలోని సున్నపుగుట్ట తండాలో బాబూనాయక్ అనే వ్యక్తి రస్తాను ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టారని కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో పీరేనాయక్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి విజయ్‌కుమార్ క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించారు. ఇంటి పట్టాకు సంబంధించిన లే అవుట్, స్కెచ్ అందజేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ అధికారుల నివేదిక మేరకు చర్యలు తీసుకుంటామని డీపీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అంజనప్ప, పంచాయతీ కార్యదర్శి పద్మజ పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ పరిశీలన



రేషన్ పంపిణీపై ఆరా తీస్తున్న పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ

పుట్టపర్తి అర్బన్: రేషన్‌కార్డుదారులకు పారదర్శకంగా నిత్యావసరాలు అందజేయాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని పలు వార్డుల్లో రేషన్ పంపిణీని పరిశీలించారు. బియ్యం, రాగులు, చక్కెర, ఈనెల నుంచి ప్రారంభించిన కంది బేడలు అందరికీ అందజేయాలన్నారు. ఎండీయూ వాహనాల వద్ద ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. వాహనంలో బియ్యంతో పాటు ప్రభుత్వం అందించే అన్ని రకాల సరుకులు వెంట తీసుకెళ్లాలని ఆదేశించారు. కంది బేడలను కిలో రూ.67 చొప్పున పంపిణీ చేయాలన్నారు.

మార్టిగేజ్ పేరుతో భూమిని కాజేశాడు



విలేకరులతో మాట్లాడుతున్న నజ్రీన్

కదిరి టౌన్: మార్టిగేజ్ చేయిస్తానని చెప్పి, తమ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బీజేపీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ కుమారుడు సాయి దేవానంద్‌పై చర్యలు తీసుకోవాలని కదిరికి చెందిన నజ్రీన్ కోరారు. శుక్రవారం ఆమె తన కుమారుడు షవాబ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. గాండ్లపెంట మండలం మద్దివారిగొంది పంచాయతీలోని సర్వే నంబర్లు 91, 92, 93లో ఉన్న 3.50 సెంట్ల భూమిని మార్టిగేజ్ పేరుతో సాయి దేవానంద్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. తమ పిల్లలకు తెలుగు రాకపోవడంతో మార్టిగేజ్ లోన్ చేయిస్తానని చెప్పి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవానంద్‌పై చర్యలు తీసుకుని, భూమిని అప్పగించాలని కోరారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తామని తెలిపారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



ఎన్పీకుంట మండలం పి.కొత్తపల్లి సచివాలయంలో పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి



తాడిమర్రి మండలం పెద్దకోట్లలో పథకాలు వివరిస్తున్న నాయకులు



కొత్తచెరువు మండలం కొడపగానిపల్లిలో జెండా ఆవిష్కరణ



తనకల్లు: మండలం కొక్కంటిలో పథకాల బోర్డు ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు



నల్లచెరువు మండలం ఉబిచర్ల సచివాలయంలో..



బత్తలపల్లి మండలం తంబాపురం సచివాలయంలో..

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్పీకుంట: సంక్షేమ సారథిగా ప్రజారంజక పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. పీ.కొత్తపల్లి సచివాలయంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. సచివాలయంలో జరిగిన అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత చంద్రబాబు ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే పథకాలు మంజూరయ్యేవని గుర్తు చేశారు. కానీ జగనన్న ప్రభుత్వంలో మాత్రం కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సచివాలయం పరిధిలో సుమారు రూ.16.25 కోట్లతో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, వైస్‌ఎంపీపీ కేశవరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఉపసర్పంచ్ సామిరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, ఆర్బీకే చైర్మన్ వెంకటసామిరెడ్డి, నాయకులు నారాయణస్వామి, షామీర్‌బాషా, ఈశ్వర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఈశ్వర్‌నాయక్, రాజారెడ్డి, కిష్టా, రామచంద్ర, అనిల్‌నాయుడు పాల్గొన్నారు.

నల్లచెరువు: ఉబిచర్ల సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచ్ బికారి సాబ్, ఎంపీటీసీలు నరసింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు శ్రీనివాసులు రెడ్డి, మధుసూదన్, విశ్వనాథ్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, సానే హరినాథ్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, పవన్ కుమార్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, మధు వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: మండలం లోని కొక్కంటి గ్రామ సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వైపీ కౌసల్య మాట్లాడుతూ.. నాలుగున్నరేళ్లలో కొక్కంటి సచివాలయంలో పరిధిలో రూ. 25 కోట్లు ఖర్చు చేశారన్నారు. సర్పంచులు మల్లీశ్వరమ్మ, నాగరాజు,. ఈఓఆర్డీ ఆనందయ్య పాల్గొన్నారు.

తాడిమర్రి: సంక్షేమ పథకాల సారథి జగనన్నను మరోసారి గెలిపిద్దామని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దకోట్ల గ్రామంలో శుక్రవారం పథకాల బోర్డు, జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, నాయకులు పాటిల్ ప్రకాష్‌రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, జొల్లిరెడ్డి రామన్న, సర్పంచ్ శ్రీరాములు, అశ్వర్థరెడ్డి, నరసింహారెడ్డి, బాసతరెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపుల: ఒదులపల్లి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్, ఎంపీపీ రఫి నాయక్, సర్పంచులు ఆదిశంకర్, శ్రీనివాసులు నాయక్, జేసీఎస్ కన్వీనర్ రమణ, ఎంపీటీసీ జయంతి బాబు, నాయకులు వెంకటరెడ్డి, వలి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నల్లమాడ: గోపేపల్లి సచివాలయంలో సర్పంచ్ రోహిణి ఆధ్వర్యంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, నాయకులు ముక్తాపురం రమణారెడ్డి, దాదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తోలేటి ఆదినారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, ఎస్టీ విభాగం మండల అధ్యక్షుడు దేవళనాయక్, డీలర్ ముక్తాపురం సురేంద్రరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతాయని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొడపగానిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సచివాలయంలో అర్హులకు రూ.27 కోట్ల లబ్ధి చేకూరినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సాంబశివారెడ్డి, తిరుమలదేవరపల్లి సర్పంచ్ కేశవరెడ్డి, ఎంపీటీసీ వరలక్ష్మి, శ్రీనివాస, సచివాలయ కన్వీనర్ చౌరెడ్డి, సచివాలయ కార్యదర్శి గంగాధర్, నాయకులు నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సదాశివ రెడ్డి, కేశవరెడ్డి, తిప్పారెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని 11వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా రూ.24.58 కోట్లు వెచ్చించిన నిధుల పట్టిక బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్ అత్తర్ జిలాన్ బాషా, చేనేత ప్రముఖుడు అంజి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని నేలకోట పంచాయతీలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ రామయ్య, ఈఓఆర్డీ మమతాదేవి, సర్పంచులు బగ్గిరి ప్రవీణ, రమీబాయి, నాయకులు ఓబిరెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవండి

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని తంబాపురం సచివాలయంలో సర్పంచ్ సానే జయచంద్రారెడ్డి అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. తంబాపురం, సంగాల పంచాయతీలకు డీబీటీ కింద రూ.18,28,31,616, నాన్ డీబీటీ కింద రూ.6,16,85,960 లబ్ధి చేకూరిందని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, కార్యదర్శి అలువేలు మంగమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఉప సర్పంచు బీదాల ప్రతాప్‌రెడ్డి, నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, హరినాథరెడ్డి, రమణ, సానే భాస్కర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, బీదాల ప్రతాప్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ముసుగు నాగార్జున, లింగమయ్య, గిరక ఆది, కేశవులు, బండి నాగభూషణ, వ్యాపారం పెదయ్య, బ్యాల్ల పెదయ్య, ముసలప్ప పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండల కేంద్రంలోని సచివాలయం-2 పరిధిలో సర్పంచ్ గోవిందు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. 500 కుటుంబాలకు రూ.18 కోట్ల లబ్ధి చేకూరిందని కన్వీనర్ రాజునాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి, టౌన్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ, హిదాయతుల్లా, సూరి తదితరులు పాల్గొన్నారు.



ఓడీచెరువు సచివాలయం-2 వద్ద..



తలుపుల మండలం ఓదులపల్లిలో ..



నల్లమాడ మండలం గోపేపల్లిలో కిట్ల పంపిణీ



ధర్మవరం మండలం నేలకోటలో జెండా ఆవిష్కరణ



ధర్మవరంలో..

త్వరలో బైపాస్ రోడ్డు పనుల పూర్తి

కదిరి: కదిరికి రింగ్‌రోడ్ తరహాలో రూ.320 కోట్లతో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కదిరి ప్రజలు పడుతున్న ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కదిరికి బైపాస్ రోడ్డు మంజూరు చేశారని తెలిపారు. త్వరలోనే ఈ రోడ్డు పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కోవిడ్ కారణంగా గతంలో ఈ పనుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు. అలాగే భూ సేకరణ విషయంలో కూడా కాస్త ఆలస్యమైనట్లు వెల్లడించారు. పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని సదరు కాంట్రాక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఇళ్ల స్థలాల పంపిణీకి స్థల సేకరణ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కదిరి పట్టణంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో పాటు పట్టణంలోని పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న సర్వే నెం.21లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందులో 3 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల కోసం రిజర్వ్ చేసి, మిగిలిన స్థలాన్ని పేదలకు సెంటు చొప్పున ఈనెల 21న ఇళ్ల పట్టాలు పంపిణీ చేద్దామని నిర్ణయించారు. ఈ భూమిని యుద్ధప్రాతిపదికన చదును చేసి, పట్టాల పంపిణీకి సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో రోడ్డు పనులు



ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న మామిళ్లపల్లి రైతులు

కనగానపల్లి: మండలంలోని కేఎస్ పాళ్యం - పేరూరు రోడ్డు పనులను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సొంత నిధులు చేయిస్తున్నారు. కేఎస్ పాళ్యం నుంచి పేరూరుకు వెళ్లే 4 కి.మీ. రహదారి గత 12 సంవత్సరాల నుంచి ముళ్ల పొదలు, గుంతలు పడి మూసుకుపోయింది. గ్రామస్తులు తమ ఇబ్బందులను స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.3 లక్షల సొంత నిధులతో రోడ్డుపై ఉన్న ముళ్ల పొదలు, గుంతలను పూడ్పించి మెటల్ రోడ్డు వేయిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే తారురోడ్డు కూడా మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం

కనగానపల్లి: తోపుదుర్తి ట్రస్టు ద్వారా ఉచితంగా బోర్లు వేసి వ్యవసాయానికి తోడ్పాటునందించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఎప్పుడూ రుణపడి ఉంటామని మామిళ్లపల్లి గ్రామ రైతులు తెలిపారు. మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలోని 40 మంది రైతులకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తోపుదుర్తి ట్రస్టు ద్వారా ఉచితంగా బోర్లు వేయించారు. ఇందులో భాగంగానే శుక్రవారం గ్రామంలోని రైతులు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం వెళ్లి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

ఎయిడ్స్‌ను అరికడదాం

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ఎయిడ్స్‌ను నిర్మూలిస్తామని పలుచోట్ల ప్రతిజ్ఞ చేశారు.

– సాక్షినెట్‌వర్క్:



కదిరి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ధర్మవరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- రూ.50 కోట్లతో ఆర్‌వోబీ నిర్మాణానికి భూమిపూజ



ఫోర్‌లేన్ రైల్వే ఓవర్ బ్రిడ్జి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శివానగర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.50 కోట్లతో కదిరి గేట్ నుంచి మార్కెట్ యార్డు వరకూ ఫోర్‌లేన్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సేతుబంధన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 9 ఆర్‌వోబీలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో ధర్మవరం ఆర్‌వోబీ ఒకటి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్ల నిధులను ఆర్‌వోబీ కింద ఇళ్లు కోల్పోయే వారికి భూసేకరణ చట్ట కింద మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 900 మీటర్ల పొడవున ఫోర్‌లేన్ ఆర్‌వోబీని నిర్మించేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. ఆర్‌వోబీ నిర్మాణంలో భాగంగా 132 మంది నిర్వాసితులకు గానూ 65 మందికి పరిహారం అందించడం జరిగిందని, 25 మందికి త్వరలోనే పరిహారం అందించేలా సీఎఫ్‌ఎంఎస్ చేయడం జరిగిందన్నారు. మరికొందరు ఆర్‌వోబీ వద్దంటూ కోర్టుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. వారంతా పట్టణ అభివృద్ధి దృష్ట్యా కేసు వాపస్ తీసుకోవాలని కోరారు. చట్ట పరిధిలో ఎంతవరకు సాయం అందించాలో అంతసాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మవరం: పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.2.07 లక్షల చెక్కులను బాధితులకు అందించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్వాసితులకు సన్మానం



ఇల్లు కోల్పోయిన నిర్వాసితుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

కదిరి గేట్ వద్ద నూతనంగా నిర్మించబోయే ఆర్‌వోబీ కింద ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు వెళ్లి వారిని పూలమాలతో సత్కరించారు. పట్టణ అభివృద్ధికి సహకరించిన మీ అందరికి కృతజ్ఞతలు అంటూ ఆప్యాయంగా పలకరించారు. పరిహారం పెంచాలంటూ కొంత మంది నిర్వాసితులు ఎమ్మెల్యేకు చెప్పడంతో సాధ్యమైనంత వరకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగేశ్వరి దేవి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, కౌన్సిలర్లు, నాయకులు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కాచర్ల అంజి, చాంద్‌బాషా, గోరకాటి పురుషోత్తంరెడ్డి, శంకరతేజ, వక్కల రమణయ్య, కడప రంగస్వామి, ఎస్పీ బాషా, అత్తార్ జిలాన్‌బాషా, గజ్జల శివ, బాలిరెడ్డి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, కాళంగి శ్రీన, చెలిమి పెద్దన్న, కేతాలోకేష్, దాసూనాయక్, పరంధామిరెడ్డి, తోపుదుర్తి వెంకటరాముడు, బాలంగోపాల్, యల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

చెన్నేకొత్తపల్లి: మండలంలోని గంగినేపల్లి తండాలో మారెమ్మ, కాళికాదేవి, సేవాలాల్ మహారాజ్‌స్వాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేపట్టి వేద పండితుల ఆశీర్వాదాలను అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



మండల అధ్యక్షుడు ఆంజనేయులు

ధర్మవరం అర్బన్: ధర్మవరం మండల యూటీఎఫ్ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం కమిటీని ఎంపిక చేశారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడుగా ఎం.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.జనార్దన్ బాబు, గౌరవాధ్యక్షుడిగా అమర్ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా తులసి, వేణుగోపాల్, కోశాధికారిగా వెంకటకిషోర్, జిల్లా కౌన్సిలర్లుగా విజయభాస్కర్, రమీజాబి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు

కదిరి: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని కదిరి ఆర్డీఓ సన్నీ వంశీక్రిష్ణ సూచించారు. కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈ నెల 2, 3వ తేదీల్లో స్పెషల్ డ్రైవ్ ఉంటుందని చెప్పారు.

- పుట్టపర్తి టౌన్: తూముకుంట చెక్‌పోస్టు వద్ద 40 కర్ణాటక మద్యం ప్యాకెట్లు, ద్విచక్ర వాహనాన్ని సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. హిందూపురం టౌన్ పరిధిలో 195 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.